క్లుప్తంగా

కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె



కలెక్టరేట్ ఎదుట కుటుంబ సభ్యులతో కలిసి దీక్షలో కూర్చున్న ఉద్యోగులు

భువనగిరిటౌన్: సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలనడి కలెక్టరేట్ ఎదుట చేస్తున్న నిరసన దీక్ష ఆదివారం కూడా కొనసాగింది. రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు దుండిగల్ యాదగిరి ,ఝాన్సీ జూమ్ సమావేశంలో సమ్మెను ఉద్దేశించి మాట్లాడారు. ఉద్యోగులు కుటుంబ సభ్యుతో కలిసి సమ్మెలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంగ పాండరి, తిరుపతి, నాగార్జున, అరుణ, సంధ్యారాణి, సునిత, దుర్గ పాల్గొన్నారు.

హోమియోపతిలో డాక్టర్ పట్టా



పట్టా అందుకుంటున్న సాయి ప్రమోద్‌కుమార్

మోత్కూరు : మున్సిపల్ కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ గనగాని నరసింహ గౌడ్ కుమారుడు సాయి ప్రమోద్‌కుమార్ గౌడ్ హోమియోపతిలో డాక్టర్‌గా పట్టా పొందారు. హైదరాబాద్‌లోని రామాంతపూర్‌లో గల జేఎస్‌పీఎస్ ప్రభుత్వ హోమియోపతిక్ మెడికల్ కాలేజీలో 2018సంవత్సరంలో ఫ్రీ సీట్ సాధించిన సాయి ప్రమోద్ హోమియోపతిక్ కోర్సు పూర్తి చేశారు. హైదరాబాద్‌లోని రామాంతాపూర్‌లో గల జేఎస్‌పీఎస్ ప్రభుత్వ హోమియోపతిక్ మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.లింగరాజు పాల్గొన్నారు. కేఎస్ఆర్, యూహెచ్ఎస్ వరంగల్ రిజిస్ట్రార్ సంధ్యారాణి చేతుల మీదుగా సాయి పట్టా అందుకున్నాడు.

బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడిగా మహేందర్



నియామకపత్రం ఇస్తున్న కుమారస్వామి

ఆలేరురూరల్: మండలంలోని సాయిగూడేనికి చెందిన బైరి మహేందర్‌ను బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడిగా ఎన్నికున్నారు. ఈమేరకు మండల అధ్యక్షుడు పూజారి కుమార్ ఆదివారం మహేందర్‌కు నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో చిరిగె శ్రీనివాస్, కృష్ణ, భోగ శ్రీనివాస్, కుండె గణేష్, నంద గంగేష్, వడ్డె మాన్ నరేందర్, వాసు నర్సయ్య, రాజిరెడ్డి, శ్రీధర్, కుమార్, భాను, తరుణ్ పాల్గొన్నారు.

నేడు 'కల్యాణలక్ష్మి' చెక్కుల పంపిణీ

అడ్డగూడూరు: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయంలో పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ శేషరిరావు ఆదివారం ఒక ప్రకటలో తెలిపారు.ఈ కార్యక్రమానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మృతి



నివాళులర్పిస్తున్న నాయకులు

గుండాల : మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు గడ్డమీది నర్సయ్యగౌడ్ ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. గ్రామానికి చెందిన అఖిలపక్ష నాయకులు ఆయన భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించా రు. కార్యక్రమంలో కొండపల్లి మొగులాల్, పరశురాములు, 'సమార్, అయిలయ్య, మహోదయ్, వెంకటేష్, సోమయ్య, యాదగిరి పాల్గొన్నారు.

27,28తేదీల్లో వైజ్ఞానిక ప్రదర్శన

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని పెద్దరావులపల్లి గ్రామంలో ఈ నెల 27న కప్రాయిపల్లి, జూలూరు గ్రామాల్లో 28వ తేదీన సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు బీబీనగర్‌లోని కిడ్స్ కింగ్‌డమ్ గ్రామర్ హైస్కూల్ ఆధ్వర్యంలో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని స్కూల్ కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటింటా ఆరోగ్యం, దేశానికి సౌభాగ్యం అనే నినాదాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించడమే వైజ్ఞానిక ప్రదర్శనల ఉద్దేశమని పేర్కొన్నారు.

● 'రక్షణ' లేని రోడ్లు.. పొంచి ఉన్న ముప్పు !



రామన్నపేట: వెల్లంకిలో ఈదులచెరువు పక్కన గల పెద్దకాపర్తి రోడ్డు



వెల్లంకి శంభునిచెర్వు కట్టపై నుంచి గల గొల్నేపల్లి రోడ్డు



ఇస్కిళ్లలో చెరువుకట్టపై నుంచి వెళ్తున్న కక్కిరేణి రోడ్డు



నీర్నెముల శివారులో రోడ్డుపక్కనే ప్రమాదకరంగా ఉన్న కుమ్మరి కుంట

రామన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో చెరువు కట్టలపై రక్షణగోడలు లేకుండా నిర్మించిన రోడ్లు ప్రమాదకరంగా ఉన్నాయి .వెల్లంకి, ఇస్కిళ్ల, నీర్నెములలో చెరువుకట్టలకు ఒకవైపు నీరు, మరో వైపు పంటపొలాలు ఐదారు మీటర్ల లోతులో ఉన్నాయి. ప్రయాణికులు ఏమాత్రం ఆదమరిచినా వాహనాలు చెరువుల్లోకి దూసుకెళ్లే ప్రమాదం ఉంది. 2020 సంవత్సరం ఫిబ్రవరిలో వెల్లంకిలో కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకుపోవడంతో ముగ్గురు జలసమాధి అయ్యారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చెరువు కట్టలపైగల రోడ్ల వెంట రక్షణ గోడలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. – రామన్నపేట

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



యాదగిరిగుట్ట రూరల్ : అయ్యప్ప పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని చొల్లేరు గ్రామంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి, పడిపూజలో ఆదివారం పాల్గొన్నారు. స్వామి వారికి పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్, చిన్నం శ్రీను, గ్రామ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

ఆలేరురూరల్: కేంద్ర మంత్రివర్గం నుంచి హోంశాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని సీపీఎం ఆలేరు పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ డిమాండ్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానస్తూ మాట్లాడిన అమిత్ షా దిష్టిబొమ్మను సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు కాసుల నరేష్, మోరిగాడి అంజయ్య, మాధవి, నవీన చెక్క పరుశరాములు, నాగరాజు, దాసు ప్రసాద్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



దిష్టిబొమ్మతో నినదిస్తున్న సీపీఎం నాయకులు

ఆలయంలో నవగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



పూజల్లో పాల్గొన్న చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

భువనగిరి : మండలంలోని అనంతారం గ్రామంలో శ్రీ లక్ష్మీ గణపతి ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన నవగ్రహ నాగేంద్ర ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

● భువనగిరి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి



భువనగిరి : అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యమని భువనగిరి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణ శివారులోని బీఎన్ తిమ్మాపురం ఆర్అండ్ఆర్ కాలనీలో అదివారం ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా రెండు బోర్‌మోటార్స్, పైపులైన్ నిర్మాణ పనులతో పాటు రూ. 32 లక్షల అంచనా వ్యయంతో మంచి నీటి వసతి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అంతకు ముందు మండలంలోని వడపర్తి గ్రామ పరిధిలో శ్రీనివాస రామానుజన్ ప్రైవేటు పాఠశాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవెస్ చిస్తీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖబాబురావు, కౌన్సిలర్ అంజమ్మ, మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ లతరాజు, ఎంపీటీసీ ఉడుత శారద అంజనేయులు, మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజనీర్ కరుణాకర్,ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ ప్రశాంత్ కుమార్ ఉన్నారు.

యాదగిరిగుట్టలో గాంధీ విగ్రహం ఆవిష్కరణ



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి, తదితరులు

యాదగిరిగుట్ట: గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆదివారం ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ కలలు కన్న ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం గుండాల మండలానికి సంబంధించిన నూతన 108 అంబులెన్స్‌ను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పారుపల్లి వాసికి జాతీయ అవార్డు



అవార్డు అందుకుంటున్న ప్రవీణ్ కుమార్

రాజాపేట : మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్‌కు బెస్ట్ సోషల్ సర్వీసెస్ అండ్ లీడర్షిప్ జాతీయ అవార్డు–2024 దక్కింది. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో జీసీఏస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా ప్రవవీణ్‌కుమార్ అందుకున్నారు. కార్యక్రమంలో కేంద్ర మాజీమంత్రివర్యులు సముద్రాల వేణుగోపాలచారి, తెలంగాణరాష్ట్ర ఫిలిం ఛాంబర్ చైర్మన్ రామకృష్ణ గౌడ్, ప్రముఖదీక్షితులు దైవజ్ఞ శర్మ శర్మ, వల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ సేవారత్న అవార్డు ప్రదానం



అవార్డు అందజేస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి

వలిగొండ : సేంద్రియ ఎరువులు, వర్మీ కంపోస్ట్‌తో వ్యవసాయం చేస్తున్న వలిగొండ మండలం అరూరు గ్రామానికి చెందిన రైతు వాకిటి అనంతరెడ్డికి కిసాన్ సేవా రత్న అవార్డు దక్కింది. యాదగిరిగుట్టలో ఆదివారం నిర్వహించిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ విజ్ఞాన్ ప్రతిష్ఠా, జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సులో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతులమీదుగా అనంతరెడ్డి అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో వాకిటి రాం రెడ్డి, పాలకుర్ల వెంకటేశం, వేనురెడ్డి పాల్గొన్నారు.

స్నేహితురాలి కుటుంబానికి చేయూత



వలిగొండ: నగదు అందజేస్తున్న స్నేహితులు

వలిగొండ :మండలంలోని రెడ్లరేపాకకు చెందిన సుక్క నర్సమ్మ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందింది. ఆమె కుమార్తె సుక్క అరుణతో 2004–2005 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న తోటి విద్యార్థులు ఆదివారం రూ.28వేల నగదు అందజేసి స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచారు. కార్యక్రమంలో కొమ్ము వెంకటేష్, వనగంటి వెంకట్, బంధారపు రవి,కందుల చక్రపాణి, గాడిపల్లి సురేష్, నరేందర్ రెడ్డి,గులాం హుస్సేన్ పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

అడ్డగూడూరు: మండల పరిధిలోని లక్ష్మిదేవికాల్వ గ్రామానికి చెందిన దుంపల వెంకన్న ఇటీవల మృతిచెందాడు. ఆదివారం పదవ తరగతి స్నేహితులు వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.15 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో స్నేహితులు శివకోటి వరప్రసాద్,దామర్ల అశోక్, పొన్నాల సురేష్, కన్నెబోయిన సురేష్, బొమ్మగాని రమేష్,శివకృష్ణ, యాదగిరి సాంబయ్య సురేష్, భగత్‌సింగ్, శ్రీను పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని కనుముకుల గ్రామానికి చెందిన దేవరపల్లి మోహన్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఆదివారం గ్రామానికి చెందిన రెడ్డి యువజన సంఘం ఆధ్వర్యంలో రూ.20వేల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో రెడ్డి యువజన సంఘం నాయకులు కోట రమణారెడ్డి, కోట అజిత్‌రెడ్డి, కోట మధుసూదన్‌రెడ్డి, కోట శ్రీనురెడ్డి, కోడె రంగారెడ్డి, దేవరపల్లి జంగారెడ్డి, అనిల్ రెడ్డి, కోట ప్రకాశ్‌రెడ్డి, కూసుకుంట్ల రమేశ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సామల లింగారెడ్డి, ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : నగదు అందజేస్తున్న రెడ్డి యువజన సంఘం నాయకులు

ప్రొటోకాల్ పాటించని వారిపై చర్య తీసుకోవాలి

మోటకొండూరు: ప్రొటోకాల్ పాటించని వారిపై చర్య తీసుకోవాలని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు జూకంటి మధు కోరారు. ఆదివారం మోటకొండూరులో ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ సన్మాన సభలో ప్రొటోకాల్ పాటించకుండా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, యూత్ కాంగ్రెస్, జాతీయ, రాష్ట్ర, నియోజకవర్గ అధ్యక్షుల ఫొటోలు లేకుండా ఫ్లెక్సీ ఏర్పాటు చేశారని తెలిపారు. స్థానికంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ సభ్యులకు కూడా సమాచారం ఇవ్వకుండా సమావేశం నిర్వహించిన వారిపై పార్టీ అధిష్ఠానం క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కోరారు. అందరూ కలిసికట్టుగా పనిచేసేలా పార్టీ పెద్దలు కృషిచేయాలన్నారు.

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

ఆలేరురూరల్: ఆలేరు పట్టణ కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. దుర్గాదేవి ఆలయం నుంచి అయ్యప్ప స్వామి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత దంపతుల ఆధ్వర్యంలో పంబా ఆరట్లు, మహా పడిపూజ, కొనసాగింది. పలు రకాల పూలతో స్వామి వారిని అలంకరించి అభిషేకాలు నిర్వహించి అనంతరం మెట్ల పూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేషం, స్వాములు మొరిగాడి వెంకటేష్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, మొగులుగాని మల్లేషం, ఏసీరెడ్డి మహేందర్‌రెడ్డి, పంతం కృష్ణ, జూకంటి ఉప్పలయ్య, కుండె సంపత్, రాయపురం నర్సింహులు, పూల శ్రవణ్ పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సునీత

శబరిమలకు అయ్యప్పలు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రం నుంచి అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకుని ఆదివారం శబరిమలైకు బయలుదేరారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మాలధరించిన 40 మంది స్వాములు స్థానిక శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో గురుస్వాముల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిన అనంతరం ఇరుముడి కట్టుకుని బయలుదేరారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

చౌటుప్పల్ : ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మువ్వా సుమన్‌కళ్యాణ్ తెలిపారు. పట్టణ కేంద్రంలోని శ్రీసత్యదేవ సహిత అయ్యప్పస్వామి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన సతీమణి దివ్యతో కలిసి మాలధారులకు అన్నదానం చేశారు. అదే విధంగా గుత్తికొండ సుధీర్, గోశిక వినయ్, ఉప్పు ఆంజనేయులు, తిరందాసు జగన్నాథంలు మాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, అధ్యక్షుడు కాంశెట్టి భాస్కర్, ప్రతినిధులు తూర్పాటి శంకర్, సాయిలు, భద్రయ్య, ప్రకాష్, ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్, రమేష్, నాగరాజు, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో పూజలు

భువనగిరి : పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అదివారం 14 కుటుంబాల దంపతులు కలిసి ఏక కాలంలో అయ్యప్ప స్వామికి పదినెట్టాంబడి పూజను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు, అధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు, దిడ్డి సత్యం, చీకటిమల్ల రాములు గురుస్వామి పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) మండల కేంద్రం నుంచి బయలుదేరుతున్న అయ్యప్ప మాలధారులు



చౌటుప్పల్ : మాలధారులకు అన్నదానం చేస్తున్న డాక్టర్ సుమన్‌కళ్యాణ్ దంపతులు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

26న ఎమ్మార్పీఎస్ సదస్సు

చౌటుప్పల్ : ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు ఈనెల 26న మేడ్చేల్‌లో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని ఆ సంఘం జిల్లా ప్రదానకార్యదర్శి బోయ లింగస్వామి తెలిపారు. పట్టణ కేంద్రంలో ఆదివారం జరిగిన సంఘం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు ఆలస్యం చేస్తున్నారో మాదిగ జాతికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మేడ్చేల్ సదస్సుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బొడ్డు శ్రావణ్‌కుమార్, ఊదరి వెంకటేష్, శ్రీనివాస్, గౌతమ్, గణేష్, శంకర్, సుధాకర్, సాగర్, పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలి

బొమ్మలరామారం : స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్ కులస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు రాగుల బల్‌రామ్ కోరారు.మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో గొడుగు చంద్రమౌళి, మామిళ్ల కృష్ణ, ఎలబొయిన రవి శంకర్, రాములు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో గంగపుత్ర, అంబేద్కర్ కాలనీల్లో డీఎంఎఫ్ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఆదివారం మాజీ ఎంపీపీ గుత్తా ఉమాదేవిప్రేంచందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కరెంటోత్ శ్రీనివాస్‌నాయక్, మందుగుల బాలకృష్ణ, ఉప్పల లింగస్వామి, కొన్ రెడ్డి నరసింహ, యాదయ్య, రవికుమార్, రమేష్‌బాబు తదితరులు ఉన్నారు.

పీవీ రావు, వెంకటస్వామికి ఘన నివాళి



వెంకటస్వామికి నివాళులర్పిస్తున్న నాయకులు



భువనగిరిలో నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్: దళితుల అభ్యున్నతికి నిరంతరం పోరాటాలు చేసిన మహనీయులు పీవీరావు, కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి(కాక) అని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ప్రతినిధులు కొనియాడారు. పీవీరావు, వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు దొంత సత్యం, రావుల సుధాకర్ రాజు, బొంతల నర్సింగరావు, దొనకొండ నర్సింగరావు, నిలుగొండ శివ, సంగిశెట్టి స్వామి దాస్, మాదాసు వినోద్, పడిగం కిషన్, భాజా స్వామి, ఉప్పల నరసయ్య, రాసవల్ల సుదర్శన్, సత్యనారాయణ, తుక్కపురం సుమన్, నిలుగొండ కష్ణ, బెర గణేష్ పాల్గొన్నారు.

మాజీ ఎంపీకి నివాళి

అడ్డగూడూరు: మాజీ ఎంపీ వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శంకరయ్య ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది సతీష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



అడ్డగూడూరు : నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ

మోత్కూరు: మాజీ ఎంపీ జి.వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకొని మోత్కూరు పురపాలక సంఘ కార్యాలయం ఆవరణలో ఆదివారం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వలిగొండ : మాలమహానాడు ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో పీవీరావు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మమిండ్ల రత్నయ్య, పెరుమాండ్ల యాదగిరి, రాపోలు పవన్ కుమార్, కట్ట దానయ్య పాల్గొన్నారు.


రక్తదానంలో యువత భాగస్వామ్యం అవసరం



రక్తదాన శిబిరంలో పాల్గొన్న బాత్క లింగస్వామి

భూదాన్‌పోచంపల్లి: రక్తదానంలో యువత భాగస్వామ్యం కావాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని మహామ్మాయి కాలనీలో ఎంఎం యువజన సంఘం ఆధ్వర్యంలో ఎంఎస్ఎస్ బ్లడ్‌సెంటర్ సౌజన్యంతో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 45 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు భోగ భానుప్రకాశ్, అధ్యక్షుడు అల్లి ఉదయ్‌కిషోర్, ఉపాధ్యక్షుడు బాలిని ధనుంజయ్, చిట్టిపోలు మహేశ్ పాల్గొన్నారు.

ఆర్చరీ పోటీలకు ఎంపిక



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

సంస్థాన్ నారాయణపురం: హైదరాబద్‌లో ఈనెల 25న జరిగే రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలకు సర్వేల్ గురుకుల జూనియర్ కళాశాలలో ఆదివారం క్రీడకారులను ఎంపిక చేశారు. బాలుర విభాగంలో శ్రీహరి, ప్రేమ్‌చంద్, ఈశ్వర్‌ప్రసాద్, పవన్‌కుమార్, మహిందర్, బన్ని, బాలికల విభాగంలో సాహితి, మనస్వీ అర్హత సాధించినారు. కార్యక్రమంలో జిల్లా ఆర్చరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు విజయకుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తునికి విజయసాగర్, జాతీయ ఆర్చరీ క్రీడాకారుడు దేవ క్రాంతికుమార్ రెడ్డి, మాదంశెట్టి వీరన్న, శివకుమార్ ఉన్నారు.